ఈనాడు
epaper.eenadu.net

# క్రమశిక్షణ, పట్టుదలకు పర్యాయ పదాలు.. నాన్న

## రాహుల్‌రెడ్డి, మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తనయుడు



అర్జున్‌రెడ్డి, ఎన్వీఎస్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి

నాన్న నా చిన్నతనం నుంచీ రోజంతా పనిపైనే శ్రద్ధ పెట్టేవారు. ప్రజలిచ్చిన అధికారం వారి సమస్యల పరిష్కారం కోసమే అనేవారు. కార్యాలయంలో ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇంటిదాకా రానిచ్చేవారు కాదు. నాతోపాటూ అన్నయ్య అర్జున్‌రెడ్డి బాగోగులు అమ్మే చూసుకునేది. నాన్న సివిల్ సర్వెంట్ కాబట్టి ఆ రంగంలోకి వెళ్లాలని ఎప్పుడూ ఒత్తిడి చేయలేదు. మేం ఇద్దరం ఇంజినీరింగ్ చేశాం. నేను సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనే ఆలోచన రాగానే అభ్యంతరం పెట్టలేదు. సిటీకి ఎంఎంటీఎస్, మెట్రో వంటి ప్రజారవాణా నాన్న ఆధ్వర్యంలో వచ్చాయని ఎవరైనా అంటుంటే గర్వంగా అనిపిస్తుంది.

Date : 15/06/2025 EditionName : GREATER HYDERABAD PageNo :